


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం సెప్టెంబర్ 28, 2024**
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష
ఋతువుభాద్రపద మాసం - బహుళ పక్షం
తిథి:ఏకాదశి సా4.43వారం:శనివారం(స్థిరవాసరే)
నక్షత్రం:ఆశ్రేష పూర్తిదుర్ముహూర్తము:ఉ5.52 - 7.28
అమృతకాలం:తె4.14నుండి
రాహుకాలం:ఉ9.00 - 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 27 వైఎస్ఆర్/కడప శనివారం 28 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 27 YSR/KADAPA Saturday, 28 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## జగన్ తిరుమల పర్యటన రద్దు



అమరావతి సెప్టెంబర్ 27 (తరణం బ్యూరో): ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ తిరుమల పర్యటన రద్దు అయింది. తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో ఆయన శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల వెళ్లాలని నిర్ణయించుకున్నారు.దీంతో డిక్లరేషన్‌పై ఆయన సంతకం చేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఈ క్రమంలో జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. మరికాసేపట్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడనున్నారు.

## సీఎం సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం



హైదరాబాద్: సెప్టెంబర్ 27. (తరణం బ్యూరో)వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రిలయన్స్ ఫౌండేషన్ భారీ విరాళం ఇచ్చింది. నీతా అంబానీ తరపున రూ.20 కోట్ల విరాళం చెక్కును సంస్థ ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు.ముఖ్యమంత్రిని వారు జూబ్లీహిల్స్‌లోని నివాసంలో కలిశారు. కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో డిక్లరేషన్ రూల్ జగన్‌కూ వర్తిస్తుంది

**వైఎస్ షర్మిల**



అమరావతి: సెప్టెంబర్ 27. (తరణం బ్యూరో) జగన్ హయాంలోనే తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. లడ్డూలకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్‌లో నిర్ధరణ అయిందని చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన నిజానిజాలు ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు. మళ్లీ తప్పు జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై పీసీసీ అధ్యక్షురాలిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను లేఖ రాసినట్లు తెలిపారు. లడ్డూ కల్తీ ఘటనను సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని కోరామన్నారు.మరోవైపు జగన్ తిరుమల పర్యటనలో డిక్లరేషన్ అంశంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆమె స్పందించారు. డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందన్నారు. "రూల్స్ అప్లైడ్ ఫర్ ఆల్ పీపుల్" అని వ్యాఖ్యానించారు.

## కుంకీ ఏనుగులు.. ఏపీ-కర్ణాటక మధ్య ఒప్పందం



విజయవాడ: సెప్టెంబర్ 27. (తరణం బ్యూరో)కుంకీ ఏనుగుల అంశంపై ఏపీ-కర్ణాటక ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపే అంశంపై ఒప్పందం జరిగింది.చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయంపై ఇటీవల పవన్‌కల్యాణ్ బెంగళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అక్కడి అధికారులతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా వారు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ఒప్పందం నేడు జరిగింది.చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించేలా కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించగానే ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని. ఇది 50 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ నిర్వహిస్తున్న క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. 'సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి సమస్యలు సంయుక్తంగా ఎదుర్కోవాల్సి ఉంది. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్లు చాలా ఉన్నాయి.. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటక ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. పర్యటకంగానూ అటవీ ప్రాంతాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్నారు. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాల పని చేయాల్సి ఉంది" అని పవన్ తెలిపారు.

## ఇజ్రాయెల్‌తో సంబంధాలు తెంచుకోండి

### ముస్లిం దేశాలను కోరిన ఇరాన్



ఇంటర్నెట్‌డెస్క్: సెప్టెంబర్ 27. (తరణం బ్యూరో) ప్రపంచ దేశాల నుంచి ఒత్తిడి ఉన్నా.. హమాస్ )ను సమూలంగా పెకిలించేవరకు, హెజ్‌బొల్లా విషయంలో తమ లక్ష్యాలను సాధించేవరకు దాడులు ఆగవని ఇజ్రాయెల్ ) ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటనలు చేస్తున్నారు.ఇరాన్ మద్దతున్న ఈ గ్రూప్‌లపై అటు గాజాలో, ఇటు లెబనాన్‌లో విరుచుకుపడుతున్నారు. గత కొన్ని రోజులుగా చేస్తోన్న వరుసదాడులతో హెజ్‌బొల్లా కీలక కమాండర్లను కోల్పోతోంది. రెండు వర్గాల మధ్య సంధి కుదిర్చేందుకు అమెరికా, ఫ్రాన్స్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ముస్లిం దేశాలకు ఇరాన్ ఓ విన్నపం చేసింది.ఇరాన్ రక్షణశాఖ మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నాసిర్జాదేహ్ మాట్లాడుతూ.. ముస్లిం దేశాలు ఇజ్రాయెల్ )తో దౌత్యపరమైన సంబంధాలు తెంచుకోవాలని కోరారు. ఆ దేశ దౌత్యవేత్తలను బహిష్కరించాలని అడిగారు. అలాగే నెతన్యాహు ప్రభుత్వంపై ఆంక్షలు విధించాలని పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ ముందు లొంగిపోవద్దని యెమెన్‌కు చెందిన హూతీ చీఫ్ అబ్దుల్ మాలిక్ కూడా హెచ్చరించారు.ఇజ్రాయెల్ , హెజ్‌బొల్లా ఘర్షణను ఆపేందుకు అమెరికా, ఫ్రాన్స్, ఇతర దేశాలు చేసిన 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించారు. లెబనాన్‌పై పూర్తిశక్తితో విరుచుకుపడాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. "ఇజ్రాయెల్ విధానం సుస్పష్టం. మేం మా లక్ష్యాలను సాధించేవరకు దాడులు ఆపం. హెజ్‌బొల్లా దాడుల కారణంగా ఉత్తర ఇజ్రాయెల్‌ను ఖాళీ చేసిన పౌరులు తమ నివాసాలకు తిరిగి వెళ్లడం మాకు కీలకం" అని నెతన్యాహు తెలిపారు. హెజ్‌బొల్లా ఆయుధాలను దాచిన బెకా లోయనూ ధ్వంసం చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. తాజా దాడిలో హెజ్‌బొల్లాకు చెందిన డ్రోన్ యూనిట్ కమాండర్ ప్రాణాలు కోల్పోయారు.

## కిషిద వారసుడిగా ఇషిబా.. మాజీ రక్షణమంత్రికి జపాన్ పగ్గాలు



టోక్యో: సెప్టెంబర్ 27. (తరణం బ్యూరో) జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిద వారసుడిగా మాజీ రక్షణమంత్రి షిగెరు ఇషిబా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన అధికార లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ) అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు.దీంతో వచ్చేవారం ఇషిబా దేశ 102వ ప్రధానమంత్రి గా బాధ్యతలు చేపట్టనున్నారు.ఎల్‌డీఎపార్టీ అధ్యక్షుడిగా 2021లో కిషిద ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన మూడేళ్ల పదవీకాలం ఈ సెప్టెంబరుతో ముగుస్తుంది. దీంతో పార్టీకి అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అవినీతి ఆరోపణల దృష్ట్యా కిషిద ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినాయకత్వ పదవికి 9 మంది పోటీపడ్డారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎల్‌డీపీ పార్లమెంట్ సభ్యులతో పాటు దాదాపు 10లక్షల మంది పార్టీ సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కౌంటింగ్ చేపట్టి ఇషిబా విజయం సాధించినట్లు ప్రకటించారు.ప్రస్తుత ప్రధాని కిషిద, ఆయన మంత్రివర్గం అక్టోబరు 1న రాజీనామా చేయనుంది. అనంతరం ఇషిబా నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకానుంది. తదుపరి ప్రధానిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. వచ్చే ఏడాది జపాన్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.ప్రస్తుత ప్రధాని కిషిద.. పార్టీ కార్యక్రమాలకు టికెట్లు విక్రయించి రాజకీయ నిధులను సేకరించి కుంభకోణానికి పాల్పడ్డారని, ఇందులో 80కుపైగా ఎల్‌డీపీ చట్టసభ సభ్యుల భాగస్వామ్యం ఉందంటూ గతంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో పార్టీలో, ప్రజల్లో ఆయన మద్దతు పడిపోతూ వస్తోంది. దీంతో కిషిద తన కేబినెట్‌లో పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను పదవుల్లోంచి తొలగించారు. ఆపై రాజకీయ నిధుల నియంత్రణ చట్టాన్ని కఠినతరం చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అయినా కిషిదకు ప్రజాదరణ తగ్గిపోవడంతో ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైంది. దీంతో వచ్చే సాధారణ ఎన్నికల్లో కొత్త వ్యక్తులను బరిలో దింపే అవసరం ఎంతో ఉందని ఎల్‌డీపీ సభ్యులు ఆయనను కోరినట్లు సమాచారం.

# పోలీసు లాంఛనాలతో మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు

## పార్వతమ్మకు నివాళులర్పించిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్ ఆనం రామనారాయణరెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు





నెల్లూరు, సెప్టెంబర్ 26(తరణం బ్యూరో )పోలీసు లాంఛనాలతో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు ఘనంగా ముగిశాయి. అనారోగ్య కారణాలతో చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈనెల 25వ తేదీ ఉదయం మాగుంట పార్వతమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. బుధ, గురువారాలు మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల సందర్శనార్థం ఆమె పార్థీవదేహాన్ని నగరంలోని మాగుంట లేఅవుట్‌లో గల ఆమె స్వగృహంలో ఉంచారు. పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు ఆమె పార్థీవదేహానికి నివాళులర్పించారు. పార్వతమ్మ మరిది, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని, మాగుంట కుటుంబసభ్యులను పరామర్శించారు. మాగుంట పార్వతమ్మ సేవలను గుర్తుచేసుకున్నారు. మాగుంట పార్వతమ్మ పార్థీవదేహాన్ని గురువారం సందర్శించిన వారిలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎంపీ పనబాకలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కరణం బలరాం, కంభంపాటి విజయరామిరెడ్డి, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, సుళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ వేనాటి రామచంద్రారెడ్డి పలువురు ప్రముఖులు ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నివాళులర్పించారు. ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు వుందని, ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం వుందని మంత్రి గొట్టిపాటి అన్నారు. అనంతరం మధ్యాహ్నం పోలీసు లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత మాగుంట నివాసంలో పార్వతమ్మ పార్థీవ దేహానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, పోలీసు బ్యాండ్‌తో నివాళులర్పించారు. భారీగా మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు వెంటరాగా నగరంలో కెవిఆర్ పెట్రోలు బంకు, ఎస్2 సినిమాహాలు, విజయ మహల్ గేటు నుంచి గాంధీబొమ్మ, కనకమహల్‌సెంటర్, ఆత్మకూరు బస్టాండు మీదుగా అంతిమ యాత్ర శ్మశానవాటికకు చేరింది. అనంతరం పోలీసులు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు. పార్వతమ్మకు నివాళిగా గాల్లోకి మూడురౌండ్ల కాల్పులు జరిపి నివాళులర్పించారు. మాగుంట పార్వతమ్మ మనుమడు మాగుంట సుబ్బరామిరెడ్డి (జూనియర్) అంత్యక్రియలను పూర్తి చేశారు. ఈ అంత్యక్రియల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దామచర్ల జనార్ధన్, పలువురు ప్రజా ప్రతినిధులు, పెద్దఎత్తున మాగుంట అభిమానులు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచి జీవో విడుదల చేయాలి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ




రాజంపేట. సెప్టెంబర్.27 (తరణం ప్రతినిధి) పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచి జీవోని అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు.సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులకు క్వింటాళ్లకు 30 రూపాయలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.శుక్రవారం మూడవ రోజు హమాలీ కార్మికులు మెరుపు సమ్మె చేపట్టి మూడు గంటల పాటు పనులు నిలిపి పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షు ఎమ్మెస్ రాయుడు మాట్లాడుతూ సివిల్ సప్లైస్ కార్మికులకు పాత అగ్రిమెంట్ అయిపోయి 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నూతన అగ్రిమెంట్ చేయడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రతినెల ఐదో తారీకు లోపల జీతాలు ఇవ్వాల్సినటువంటి అవసరం ఉందని, అలాకాకుండా ప్రతినెల 18 వ తేదీ అయినా కూడా జీతాలు చెల్లించలేదని తిరుపతి డిఎం సివిల్ సప్లై కార్మికుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడం సరికాదన్నారు.కొత్తగా చేరినటువంటి హమాలీలకు పిఎఫ్ కార్డులు ఇవ్వడానికి కూడా డిఎం నిర్లక్ష్యం వ్యవహరిస్తూ ఉన్నారని ఆరోపించారు. జీతాలు అడిగితే డిటిల పైన నెపం నెప్పుతూ కాలయాపన చేస్తూ ఉన్నారని, అలాగే జిల్లాలో ఇప్పటివరకు యూనిఫామ్ కుట్టు కూలీలు అడిగితే మేము ఇవ్వమని చెప్పడం ఎంతవరకు సమంజసం అని డిఎం ని ప్రశ్నించారు. డిఎం వైఖరి మారకపోతే డీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ కార్యదర్శి ఈ. సికిందర్, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు, ముఠా మేస్త్రి హమాలి యూనియన్ కార్యదర్శి సూరి, రాఘవేంద్ర,కోదండ, సివిల్ సప్లై నాయకులు వెంకటేష్, ప్రసాద్, చౌదయ్య, ఈశ్వరయ్య, విజయ్, శీను, వీరన్న, గంగయ్య, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు పనులు వేగవంతం చేసి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలి

## కలెక్టర్ ఆనంద్



నెల్లూరు సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )జిల్లాలో నేషనల్ హైవే అథారిటీ ,ఆర్ అండ్ బి శాఖల పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ .ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల పనుల ప్రగతిని ఇంజనీర్లు, కాంట్రాక్టర్లతో గురువారం కలెక్టరేట్ లోని శంకరన్ హాల్లో కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్. హెచ్ .ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు సమన్వయంతో జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని సూచించారు. పనులు వేగంగా జరగడానికి తగినంత మెషినరీ ఏర్పాటు చేసి పనులు ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.. హైవే నిర్మాణ పనులు లకు అవసరం మేరకు గ్రావెల్ తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. హైవే సర్వీస్ రోడ్లలో ఆర్ . సి.డ్రైన్లు , బ్రిడ్జి లు రోడ్డు పనులతో సమాంతరంగా చేపట్టాలన్నారు.అభివృద్ధి పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక అందజేస్తామని, అయితే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డు ప్యాకేజ్ 3, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న గొలగమూడి, బుజబుజ నెల్లూరు పై ఓవర్లు, భూ సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష చేశారు.ఆర్ అండ్ బి శాఖ ద్వారా పెన్నా నది మీద ఎన్ హెచ్ 67 పై జరుగుతున్న బ్రిడ్జి నిర్మానం ,ఎన్ హెచ్167 %దీ+% సీతారాంపురం- దుత్తలూరు - కావలి రహదారి,167 %దీ% మూడు ప్యాకేజీ ల పనులు మైదుకూరు- సింగరాయకొండ కడప నెల్లూరు -సిఎస్పురం రోడ్డు సిఎస్పురం- మాలకొండ సింగరాయకొండ రహదారుల ప్రగతిని సమస్యలను కలెక్టర్ సమీక్ష చేశారు. భూ సేకరణ సమస్యలు త్వరిత గతిన పరిష్కరిస్తామని, భూసేకరణ వలన నష్టపోతున్న వారికి త్వరగా చెల్లింపులు చేస్తామన్నారు .రహదారుల నిర్మాణం వల్ల నష్టపోతే ఆర్బిట్రేషన్ చేసి మంచి ధర అందిస్తామని కలెక్టర్ అన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్,ఆర్ %ఙ%బి అధికారులు నష్టపోయే వారితో చర్చించి భరోసా ఇచ్చి పనులకు ఆటంకం లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబతుల కార్తీక్, ఎన్ హెచ్ పీ డి ఎం కే చౌదరి , ఆర్ అండ్ బి డి ఇ అనిల్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ జాతీయ రహదారుల ఇంజనీర్లు , కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

# ఇది మంచి కూటమీ ప్రభుత్వం

## టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి




బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 27(తరణం విలేఖరి) :రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటూ 100 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని ప్రజల ముందుకొచ్చిన కూటమీ సర్కారు ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వమని మండలటీడీపీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దిరసవంచ పంచాయతీలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ గడచిన వంద రోజుల నాటికే మంచి పాలనంటూ ప్రజలతో నీరాజనాలు అందుకున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమీ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. రాబోయే రోజుల్లో కూటమీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమీర్ భాష, నాయకులు వేల్పుల భాస్కర్ యాదవ్, కేవీ సుబ్బారెడ్డి, కొమ్మినేని భగీరథ నాయుడు, వేల్పుల సుదర్శన్, ముద్దు కృష్ణ నాయుడు, పూజ శివ యాదవ్ తోపాటు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రాయలసీమపై కక్షసాధింపు మానుకోవాలి

## -ఎ. ఐ. యస్. బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్.




కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -27-(తరణం విలేఖరి)-రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ జిల్లాపై కక్ష సాధింపుచర్య మానుకోవాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలిచ్చే ఎం ఎస్ ఎం ఈ సెంటర్ను అమరావతికి తరలించే దుర్మార్గపు ఆలోచనలు విరమించుకోవాలని అఖిలభారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.....దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ జిల్లాల నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు లభించే విధంగా కడప జిల్లాలోని కొప్పర్తిని మెగా ఇండస్ట్రియల్ హబ్బుగా మార్చాలనే ప్రయత్నించడం జరిగిందని, ఆ తర్వాత కొప్పర్తి హబ్ గా ఏర్పడిన తర్వాత 2024- 25 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం కొప్పర్తి అభివృద్ధికి బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయకుండా ఇక్కడ ఉన్నటువంటి ఎం ఎస్ ఎం ఈ సెంటర్ను అమరావతికి తరలించడాన్ని వారు తప్పుబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యంగా కడప జిల్లాపై నిరంకుశ ధోరణితో వెళ్తున్నారని, ఈ మధ్యకాలంలోనే పులివెందుల మెడికల్ కళాశాలకు మెడికల్ సీట్లు రానివ్వకుండా నేషనల్ మెడికల్ కౌన్సిలింగ్ కు పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించలేమని లేఖ రాయడంద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లాపై మొండి వైఖరితో వెళ్తున్నాడని స్పష్టంగా అర్థం అవుతున్నదని వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 56 ద్వారా కొప్పర్తి లోని ఎం ఎస్ ఎం ఈ సెంటర్ను అమరావతికి తరలించాలనే దుర్మార్గపు ఆలోచనలు విరమించుకోవాలని లేకుంటే రాయలసీమ జిల్లాల వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# యువతను బలోపేతం చేయడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 27(తరణం విలేఖరి) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఎమ్మార్పీఎస్ యువత, విద్యావంతులతో గ్రామ కమిటీలను ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నరాయుడు, చెన్నయ్య, జ్ఞానేశ్వర్, రవి రామాంజనేయులు, కృష్ణ, హరి, సుభాష్ లతో కలసి చర్చించారు.

28.09_Thur-Tharanam 1-8.qxd 9/27/2024 7:30 PM Page 3



# వాడవాడలా వైసిపి నాయకుల హౌస్ అరెస్టుల పర్వం

### తిరుమలకు వస్తే ఆంక్షలా?? ఎందుకంత భయం చంద్రబాబు..

### సుండుపల్లి మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ రామస్వామి రెడ్డి ని పోలీసులు హౌస్ అరెస్ట్



అన్నమయ్య జిల్లా సుండుపల్లి సెప్టెంబర్ 27 ( తరణం ప్రతినిధి)తిరుమల కు వెళ్లకుండా అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేసిన రామస్వామి రెడ్డి చంద్రబాబు వక్ర వాక్యాలను కప్పిపుచ్చుకునేందుకే వైసీపీ నాయకులను అడ్డుకుంటున్నారు. అదేవిధంగా ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి తిరుమల యాత్రలో భాగంగా అలిపిరి మెట్ల మార్గములో కూటమి ప్రభుత్వం మరియు బిజెపి నాయకులు కొందరి రౌడీ మూకలతో దాడి చేయడానికి కుట్ర పన్నుతున్నారని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఏ చిన్న అపాయం జరిగిన సహించబోమని దీనికి ప్రభుత్వం జవాబుదారీగా ఉండాలని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 28 న సుండుపల్లి మండల లో ఉన్న దేవాలయాల్లో పూజలు చేయాలని కార్యకర్తలకు వైఎస్ఆర్సిపి కన్వీనర్ రామస్వామి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వైసిపి మదనపల్లె ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ కు నోటీసులు

### జగన్మోహన్ రెడ్డి స్వాగతం పలకడానికి వెళ్తున్న వారికి పోలీసులు నోటీసులు



మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ కు శుక్రవారం తెల్లవారు జామునే పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఉదయం జామున 5 గంటల సమయంలో ఆయన ఇంటికి చేరుకున్న పోలీసులు, ఆయనకు నోటీసులు అందజేశారు. ఇంటి నుంచి బయటకు రాకుదని అందులో పేర్కొన్నారు. శుక్రవారం వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తిరుపతి, తిరుమల పర్యటన వస్తున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలకడానికి మదనపల్లె నుండి వైసిపి ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరు తున్నారనే సమాచారంతో పోలీసులు వెళ్ళవద్దని సూచించారు. తిరుపతిలో 30 పోలీసు యాక్ట్ అమలులో వుందని, అక్కడికి వెళ్ళడం సరైన సందర్భం కాదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, వైసిపి నాయకులను అణిచి వేతకు గురిచేయడం శోచనీయం అన్నారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కి రేణిగుంట విమానాశ్రయం లో స్వాగతం పలికి, ఆయన తోపాటు తిరుమలకు వెళ్ళడానికి మదనపల్లె నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు వెళ్ళడం కూటమి ప్రభుత్వానికి నేరంగా మారిందా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ని కలవ కూడదని పోలీసులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో జగన్మోహన్ రెడ్డి పైన వున్న ప్రజాభిమానాన్ని ఆపలేరని పేర్కొన్నారు.

# ధార్మిక సదస్సు కు పసుపులేటి శంకర్ కు ఆహ్వానం



రాజంపేట. సెప్టెంబర్.27 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాయచోటి లో జిల్లా స్థాయిలో నేడు శనివారం జరిగే సనాతనం భారతీయం దేవాలయాల పరిరక్షణ సదస్సుకు ప్రధాన వక్తగా రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ను ఆహ్వానిస్తూ దేవాదాయ శాఖ అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ కమీషనర్ సి. విశ్వనాథ్ ఆహ్వానం పంపారు.రాయచోటి లోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయములో శనివారం ఉ దయము 10 గంటల నుండి సదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో అన్నమయ్య జిల్లా లోని అన్ని దేవాలయాల పాలకవర్గ చైర్మన్లు,పూజా రులు, సిబ్బంది, ధార్మిక భావాలు కల వ్యక్తులు పాల్గొంటారని పసుపులేటి శంకర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

# సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీరు విడుదల చేసిన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మంత్రి రామనారాయణరెడ్డి





నెల్లూరు, సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీటి విడుదల ద్వారా జిల్లాలోని రైతాంగం వెతలు తీర నున్నాయని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.గురువారం సాయంత్రం సోమశిల గ్రామస్తుల హర్షాతిరేకలు మధ్య మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సోమశిల ప్రాజెక్ట్ నుండి ఉత్తర కాలువ కు నీరు విడుదల చేశారు. తొలుత పెంచలకోనలోని పెనుశుల లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం నేరుగా సోమశిల ప్రాజెక్ట్ కు చేరుకుని, పంపు హౌస్ వద్ద పూజాధికాలు నిర్వహించి ఉత్తర కాలువ కు నీరు అందించే స్విచ్ ఆన్ చేశారు. అనంతరం మంత్రి రామ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..ఆత్మకూరు , ఉ దయగిరి, కావలి నియోజకవర్గ రైతులకు సాగునీటితో పాటు త్రాగునీటితో ప్రజల దాహర్తిని తీర్చే%శీ%దుకు ఉత్తర కాలువ కు నీరు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.జిల్లా రైతాంగ సమస్యలను తాను, తన సహచర మంత్రివర్యులు పొంగూరు నారాయణ తో కలసి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేసిన మీదట, తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టు లో 53.5 టి యం సి ల నీరు నిల్వ ఉ ందని, ఇన్ ఫ్లో 20 వేల క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. ప్రస్తుతం ఉత్తర కాలువ ద్వారా 200 క్యూసెక్కుల నీరు విడుదల చేసామని, నీటి పరిమాణాన్ని బట్టి, కాలువ కెపాసిటీ మేరకు పెంచుతామన్నారు. రెండు రోజుల్లో ఆత్మకూరు రిజర్వాయర్ కు చేరిన నీరు అనంతరం రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ఈ ప్రాంత త్రాగునీటి అవసరాలు తీరడంతో పాటు ఉద్యానవన పంటలు సాగుకు ఎంతగానో ఉ పయోగపడుతుందన్నారు. అదేవిధంగా గతంలో వచ్చిన వరదలకు అమ్మవారి ఆలయం మునిగిపోయి కలత చెందిన ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు 12 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో సోమేశ్వరాలయాన్ని పునః నిర్మాణం చేస్తామన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా, ఆగమ శాస్త్ర నియమానుసారం ఈ దేవాలయ నిర్మాణం జరుగుతుందన్నారు. అదేవిధంగా సోమశిల ప్రాజెక్టు పరిధిలో ఎకోటూరిజం ప్రాజెక్టు అభివృద్ధి చేసేందుకుగాను ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎకోటూరిజం ద్వారా ఈ ప్రాంత యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్ డి ఓ మధులత ,సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొందలకుంట గ్రామంలో యన్.డి.యస్.హెచ్ 1012 రకం ప్రొద్దు తిరుగుడు విత్తనాలు పంపిణీ

### 100 శాతం రాయితీ తో మినికిట్స్ రెండు కిలోల ప్యాకెట్ల ఉచితంగా పంపిణీ.



ముద్దనూరు సెప్టెంబర్ 27 (తరణం విలేఖరి)ముద్దనూరు మండలం బొందలకుంట రైతు సేవా కేంద్రం లో ప్రొద్దు తిరుగుడు యన్.డి.యస్.హెచ్ 1012 రకం మినికిట్స్(చిరు సంచులు)పథకం ద్వారా ఉచితంగా గ్రామ సర్పంచ్ బసవయ్య యమ్.పి.టీ.సి.మెంబర్ వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా రైతులకు 2 కిలోల మినీ కిట్స్ ప్యాకెట్లను అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా 100% శాతం రాయితీ తో ఉచితంగా ప్రొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు పంట సాగు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముద్దనూరు మండలానికి 6 క్వింటాల్సు విత్తనాలు మంజూరు అయ్యాయని తెలిపారు.హెచ్.ఐ.యల్. ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన వారు విత్తనాలు సరఫరా చేసారని తెలిపారు. గ్రామంలో 28 మంది రైతులకు 38 ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.మొత్తం బొందలకుంట ఆర్.యస్ .కె.కి 55 ప్యాకెట్లను కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆర్.యస్.కె.సిబ్బంది ప్రశాంత్ కుమార్,సచివాలయ సిబ్బంది మురళి , గ్రామ నాగేంద్ర,నారాయణ, తదితర రైతులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని పచ్చదనం తో నింపాలి

### ప్రతి వీధి హరిత వనం గా మారాలి మునెప్ప నాయుడు కాలనీలో మొక్కలు నాటుతూ ఎమ్మెల్యే పిలుపు



మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణాన్ని పచ్చదనం తో నింపాలని మునెప్ప నాయుడు కాలనీలో మొక్కలు నాటుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక చౌడేశ్వరి గుడి ఎదురుగా మునెప్ప నాయుడు కాలనీ లో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ప్రజలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి మొక్కలు నాటి నీరు పోసి ఈ యజ్ఞం లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అలాగే పచ్చని చెట్ల తో ప్రతి వీధి హరిత వనం గా మారాలని పిలుపు నిచ్చారు. పచ్చని చెట్ల ఉంటే ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ లభ్యం కావడమే కాకుండా శబ్ద, వాయు కాలుష్యం ఉండదని, ప్రజలంతా ఆరోగ్యం గా ఉండవచ్చు నని సూచించారు. కావున ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నైనా నాటి పచ్చ దనం పెంపొందించడం లో ప్రధాన భూమిక పోషించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే అన్ని వార్డు లలో ను ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగు తోందన్నారు. అలాగే మునెప్ప నాయుడు కాలనీలో నెలకొన్న సమస్యలపై స్థానిక మహిళలు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకు అలాగే తాగు నీరు, మురుగు నీటి కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. వీటిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కారం చేయాలని, అలగే కాలువలు నిర్మాణం చేయడానికి గాను పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, నాయకులు నాగార్జున బాబు , ఇంతి యాజ్, దబ్బిగాళ్ల భాస్కర్, ధాత్రి ఫౌండేషన్ స్వాతి, నాదెళ్ల శివ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహణ



ఒంటిమిట్ట సెప్టెంబర్ 27 తరణం విలేఖరి స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఒంటిమిట్ట మండల పరిధిలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒంటిమిట్ట ఎంఆర్సి కార్యాలయంలో వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ డి ప్రభాకర్ హాజరయ్యా. వారు మాట్లాడుతూ తొలుత పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించామని, అనంతరం కాంప్లెక్స్ స్థాయిలోనూ,గెలుపొందిన వారికి మండల స్థాయిలో పోటీలు నిర్వహించామన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని ఐదు ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు హాజరయ్యారన్నారు. వ్యాసరచన, వకృత్వ పోటీలను వేరువేరుగా నిర్వహించామని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమిట్టకు చెందిన ఎస్ సమీరా ప్రథమ స్థానంలో నిలవగా, వక్రత్వ పోటీలలో జడ్పీహెచ్ఎస్ మండపం పల్లికి చెందిన జి చైత్ర ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. శనివారం జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలలో ఈ ఇద్దరు విద్యార్థులు పాల్గొంటారని వారు అన్నారు. ప్రతి పోటీలను గెలుపు, ఓటమిలు సహజమేనని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. .వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

28.09_Thur-Tharanam 1-8.qxd 9/27/2024 7:30 PM Page 4



# చిన్నారులు కాదు, చిరుతలు

## పంచ్ కొడితే పతకమే.

కడప సెప్టెంబర్ 27 (తరణం క్రైమ్ రిపోర్టర్)కడప నగరంలోని కె.ఆర్.ఆర్.ఎం పాఠశాల క్రీడా మైదానంలో మాస్టర్ వెంకటేష్ కొన్నిపాటి ఆధ్వర్యంలో టైక్వాండో లో శిక్షణ పొందుతున్న చిన్నారులు అద్భుత ప్రదర్శనతో వీరు చిన్నారులు కాదు, చిరుతలు అనిపించుకుంటున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఇంతియాజ్ ప్రోత్సాహంతో శిక్షణ తీసుకున్న అనతి కాలంలోనే టైక్వాండో, కరాటే, కర్ర సాము, కుస్తీ వంటి అనేక యుద్ధ విద్యలలో తమదైన నైపుణ్యంతో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ కె ఆర్ ఆర్ ఎం పాఠశాల యాజమాన్యం తో పాటు కోచ్ వెంకటేష్ కు రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తున్నారు. టైక్వాండో, కరాటే, కర్ర సాము, కుస్తీ.. పేరు ఏదైనా పంచ్ పడితే పతకం రావాల్సిందే... అటువంటి చిచ్చరపిడుగులు గురించి వారి మాటల్లోనే తెలుసుకుందాం..



నేను కె ఆర్ ఆర్ ఎం పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాను. నాకు చిన్నతనం నుండి కరాటే అంటే చాలా ఇష్టం. అందులో యుద్ధ విద్యలు మనకు చాలా అవసరం. మనము దేశానికి సేవ చేసేందుకు మిలటరీ, పోలీసు రంగంలో రాణించాలంటే ఈ విద్యలు దోహదపడతాయి. అందుకోసమే చిన్నతనం నుండి తైక్వాండో నేర్చుకుంటున్నాను. మా నాన్నకు కూడా నేను దేశానికి సేవ చేయాలన్నదే ఆయన ఆశయం.షేక్ నవాజ్ ఉర్ రెహమాన్ (క్రీడాకారుడు )



2) నేను 10 వ తరగతి చదువుతున్నాను.

నేను గత సంవత్సరం సమ్మర్ నుండి కె ఆర్ ఆర్ ఎం స్కూల్ లో టైక్వాండ శిక్షణ తీసుకుంటున్నాను. తక్కువ సమయంలోనే కడపలో జరిగిన జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించి, తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో కూడా బంగారు పతకం సాధించాను. నా తల్లిదండ్రులు నన్ను చూసి గర్వపడేలా మరెన్నో పతకాలు సాధిస్తాను.వేము సుప్రహాత్( టైక్వోండో క్రీడాకారుడు )



యుద్ధ విద్యలు నేటితరం అమ్మాయిలు తప్పకుండా నేర్చుకోవాలని మా నాన్నగారు శ్రీను నన్ను తైక్వాండలో చేర్పించారు. నేను కోచ్ వెంకటేష్ వద్ద అన్ని మెలుకువలు నేర్చుకుంటున్నాను. నేను భవిష్యత్తులో అనేక విజయాలు సాధించి మా నాన్నగారికి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను.టీ.పవిష్ట

# శ్రీ నూకాంబిక దేవస్థానం ఇన్చార్జ్ ఈవోగా డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత



(అనకాపల్లి.సెప్టెంబర్27,తరణం ప్రతినిధి)ఉత్తరాంధ్ర ఇలవేల్పు,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అనకాపల్లి గవరపాలెం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఇంచార్జ్ ఈవోగా డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత నియమితులయ్యారు.ఈ మేరకు శు క్రవారం ఆమె దేవస్థానానికి విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది డిసి సుజాతకు సాదరంగా స్వాగతం పలికారు.కాగా అనకాపల్లి నూకాంబికా అమ్మవారి దేవస్థానం ఇన్చార్జి ఈవోగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ సుజాతను ఇటీవల అనకాపల్లి జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గా నియమితులైన సుధారాణి, దేవస్థానం ఈవోలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎం ఎస్ ఎం ఇ కేంద్రాన్ని మార్చొద్దు

## -కాంగ్రెస్ యువనేత మధు రెడ్డి.



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-27-(తరణం విలేఖరి)-ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లా పట్ల ఎందుకు మీకీ వివక్ష? అంటూ కాంగ్రెస్ పార్టీ కడప యువనేత మదురెడ్డి ముఖ్య మంత్రి చంద్రబాబును ప్రశ్నించారు.గత ప్రభుత్వం కొప్పర్తి సెజ్ లో 20 ఎకరాల విస్తీర్ణంలో, 250 కోట్ల రూపాయలతో ఎం ఎస్ ఎం ఇ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కేంద్ర ఎం ఎస్ ఎం ఇ శాఖ ఆమోదంకూడా తెలిపింది. అన్ని అనుమతులు రావడంతో టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు టెండర్లు కూడా పూర్తయినాయి. తరువాత ప్రభుత్వం మారడం ముఖ్యమంత్రి ఆ టెక్నాలజీ సెంటర్ ను అమరావతికి తరలించాలని 24-9-2024న ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. ముందుగానే కడప జిల్లా వెనుకబడిన ప్రాంతం, ఈ ప్రాంతం అభివృద్ధి చెందకూడదా? ముఖ్యమంత్రి మరి ఒకసారి ఆలోచించాలని,ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ను కడపలోనే ఏర్పాటు చేయాలని, కడపజిల్లా నిరుద్యోగుల తరుపున ముఖ్యమంత్రిని కోరుతున్నామని మధురెడ్డి తెలిపారు.

# వీరబల్లి విద్యార్థులు రాష్ట్ర స్థాయి జుట్టుకు ఎంపిక

## వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో అభినందన సభ



అన్నమయ్య సెప్టెంబర్ 27( తరణంబ్యూరో ) అన్నమయ్య జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఆటల పోటీలలో సత్తా చాటి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ పుల్లంపేట నందు జరిగిన క్రికెట్ పోటీలలో డి.గిరి వర్ధన్, వి.రామ్ చరణ్, పి.తోఫిక్ అలీ ఖాన్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక య్యారు. అధేవిధంగా సాఫ్ట్ బాల్ నందు పి. మహీధర్, సి తిరుమల బేస్ బాల్ నందు పి. మహిధర్, ఎస్ అఫ్జల్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా అభినందనలు తెలియజేయడం జరిగినది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రఘురామయ్య మాట్లాడుతూ విద్యార్థులు మరింత కష్టపడి జాతీయస్థాయి జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలో రాణించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యాంసుందర్ రెడ్డి, చంద్రశేఖర్, అరుణమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ రాజు, రాధాకృష్ణ, ప్రసాద్, చంద్రకళ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్యం కోసం జరిగిన హత్య కేసులో ముద్దాయి లకు యావజ్జీవ కారాగార శిక్ష,

## సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బంది

అభినందించిన జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు కడప సెప్టెంబర్ 27 (తరణం క్రైమ్ రిపోర్టర్) మైదుకూరు పరిధిలోని సర్వాయి పల్లె గ్రామంలో సుమారు 16 సంవత్సరాల క్రితం గ్రామ ఆధిపత్యం కొరకు ఒక వర్గానికి చెందిన వారికే కాంట్రాక్టు పనులు వస్తున్నాయని వారిని అంతమొందిస్తే మొత్తం గ్రామము ముద్దాయిలు ఆధీనంలో ఉంటుందని భావించి హత్య చేసిన కేసులో 12 మంది ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.4,70,000 జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకండ్ ఏ.డి.జె కోర్టు . జడ్జి జి.ఎస్ రమేష్ కుమార్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు.. ముద్దాయిలైన ఏ1. ములపాక పిచ్చిరెడ్డి, ఏ2. జంగం రెడ్డి పెద్ద సుబ్బారెడ్డి,ఏ3.తవ్వ ఎర్రయ్య గారి పెద్ద ఓబుల్ రెడ్డి,ఏ4. జంగం రెడ్డి నడిపి సుబ్బారెడ్డి ఏ5 తవ్వా ఎర్రయ్య గారి ఓబుల్ రెడ్డి ఏ6 తవ్వ ఎర్రయ్య గారి లక్ష్మిరెడ్డి,ఏ7.జంగం రెడ్డి చిన్న సుబ్బారెడ్డి ఏ8 జంగం రెడ్డి వీరారెడ్డి ఏ9 రెడ్డెం పెద్ద సుబ్బారెడ్డి ఏ10.ముత్తూరు వెంకటరెడ్డి ఏ11 జంగం రెడ్డి సుధాకర్ రెడ్డి ఏ12 జంగం రెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఏ13 పెద్ద సుబ్బారెడ్డి ఏ14 ములపాక సుధాకర్ రెడ్డి ఏ15 మూలపాక రామ సుబ్బారెడ్డి ఏ16 తవ్వా మునింద్రారెడ్డి ఏ17. తవ్వా మునిరెడ్డి,ఏ18 ములపాక సువి గారి సుబ్బారెడ్డి, డబ్ల్యు19. జంగం రెడ్డి రామసుబ్బారెడ్డి ఏ20 జంగం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఏ21 ములపాక వీరారెడ్డి ఏ22 ముళ్లపాక జంగం రెడ్డి గారి సుబ్బరామిరెడ్డి అందరిదీ సర్వాయి పల్లె గ్రామము మైదుకూరు మండలం. ముద్దాయిలందరూ కలిసి అంగన్వాడి కేంద్రం నిర్మించుటకు సిమెంట్ రోడ్డు కాంట్రాక్ట్ పనులన్నీ ఫిర్యాదు వర్గానికి వచ్చాయని తెలిసి ముద్దాయిలు అసూయపడ్డారు. ఏ22వ ముద్దాయి అయిన ఎం.జె సుబ్బరామిరెడ్డి ప్రోద్భలంతో ఫిర్యాది అయిన నల్లపు రెడ్డి గారి వెంకటరామిరెడ్డి, హతుడైన బీచు పుల్లారెడ్డి తండ్రిపెద్ద సుబ్బారెడ్డి 60 సంవత్సరాలు, సర్వాయి పల్లె ను ముద్దాయిలు 22.12.2008 న రాడ్లతో, వేట కొడవళ్లతో, కట్టెలతో బీచు పుల్లారెడ్డిపై దాడి చేయగా రక్త గాయాలతో చికిత్స పొందుతూ మరణించాడు. ఫిర్యాది నల్లపురెడ్డి వెంకటరమణా రెడ్డి తో పాటు బాలనాగిరెడ్డి, పుల్లారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి,సుబ్బారెడ్డి లకు రక్త గాయాలు అయ్యాయి. అనంతరం మైదుకూరు పి.ఎస్ లో అప్పటి ఏ.ఎస్.ఐ బి.సుధాకర్ ( సి ఆర్ నెంబర్315/2008 యు/ఎస్ 148,324,326,449,302



ఆర్ /డబ్ల్యు149 ఐపీసీ సెక్షన్ నెంబర్ 104/2012 ) కేసు నమోదు చేశారు. ఈ కేసులో పొద్దుటూరు సెకండ్ ఏడిజె కోర్టు నందు విచారణ జరిగి ముద్దాయిలకు ఏ1,ఏ3 నుండి ఏ6,ఏ8,ఏ11 ఏ13,ఏ16,ఏ18 నుండి ఏ20 (12 మందికి )యావ జీవ కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి నాలుగు లక్షల 70 వేలు జరిమానా విధిస్తూ సెకండ్ ఏ.డి.జె ప్రొద్దుటూరు కోర్టు జడ్జి జి.ఎస్ రమేష్ కుమార్ శుక్రవారం తీర్పు ఇచ్చారు. ఈ కేసు విచారణలో ఉండగా వివిధ అనారోగ్య కారణాలతో ఏ2,ఏ7,ఏ9,ఏ10,ఏ14,ఏ15,ఏ17,ఏ21, ఏ22 ముద్దాయిలు చనిపోయారు. ఏ 3 తవ్వా ఎర్రయ్య గారి పెద్ద ఓబుల్ రెడ్డి మీద నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నది. మైదుకూరు పి.ఎస్ లో అప్పటి మైదుకూరు అర్బన్ సి.ఐ. ఈ. బాలస్వామి రెడ్డి నిందితులను అరెస్ట్ చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును పర్యవేక్షిస్తూ సకాలంలో సాక్షులను కోర్టుకు హాజరుపరిచి ముద్దాయిలకు శిక్ష పడేలా ప్రస్తుత మైదుకూరు అర్బన్ సి.ఐ సయ్యద్ హషం, ప్రొద్దుటూరు రూరల్ పి.ఎస్ కోర్టు మానిటరింగ్ సెల్ హెడ్ కానిస్టేబుల్ ఏ.నాగరాజు ( హెచ్ సి 721), మైదుకూరు ప్రాసెస్ కానిస్టేబుల్ బి.రాజశేఖర్ (పి.సీ 1005) కృషి చేశారు. ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పి.పి బి.రాంప్రసాద్ రెడ్డి బలమైన వాదనలతో నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు. సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# ఏంసిఏ ఏంబిఏ తరగతులు ప్రారంభం

## మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్

మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏం.సి.ఏ మరియు ఏం.బి.ఏ మొదటి సంవత్సరము తరగతులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఆర్ ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ కళాశాల లో చేరిన విద్యార్థులను మరియు తమపై ఉన్న నమ్మకం తో తమ పిల్లలను ఇక్కడ చేర్చిన తల్లిదండ్రులకు కృతతలు తెలియ జేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని అన్నారు. మా కళాశాల లో నాణ్యత మైన విద్య ను విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు. కళాశాల లోని విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్షిప్ లను అందజేస్తున్నామని, విద్యార్థులు పరిశోధన రంగం లో రాణించాలని ఆయన సూచించారు. ఏం.సి.ఏ విద్యార్థులు ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, బ్లాక్ చైన్ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు పరిశోధన రంగం లో రాణించాలని పరిశోధనలపై దృష్టి సాధించాలని కోరారు. మా కళాశాలకు యెన్.బి.ఏ మరియు




నాక్ అక్రిడిటేషన్ లు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు కళాశాలలో గల ల్యాబ్, లైబ్రరీ, ఇన్నోవేషన్ సెల్, మొదలైన వాటిని సకాలంలో వాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో విభాగాధిపతులు డాక్టర్ గీత దేవి, డాక్టర్ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

## మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు

(మెదక్ జిల్లా) సెప్టెంబర్ 27 (తరణం బ్యూరో)కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను ఈ రోజు జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసినారని అన్నారు. కొండ



లక్ష్మణ్ బాపూజీ గారికి నివాళులు అర్పించిన వారిలో జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్, సాయుధదళ డిఎస్పీ శ్రీ.రంగనాయక్ , ఎస్.బి.సి.ఐ.శ్రీ.సందీప్ రెడ్డి , ఆర్.ఐ శ్రీ.శైలేందర్ , ఎఆర్ ఎస్.ఐలు శ్రీ.భవానీ కుమార్ , మహిపాల్ తో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు ఆపాలి

## ఆర్యవైశ్యుల మొర ఎమ్మార్వో కు వినతి పత్రం

ఖానాపూర్ సెప్టెంబర్ 26(తరణం బ్యూరో ) భాషా సంయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు అమరన నిరాహార దీక్ష చేసి సాధించిన అమరజీవి కీర్తిశేషులు పొట్టి శ్రీరాములు తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు పట్ల నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎం ఆర్ వో కార్యాలయంలో తాసిల్దార్ మామిడి శివరాజ్కు వినతిపత్రం సమర్పించారు తెలుగు భాష తెలుగు రాష్ట్రానికి భాష్యం చెప్పిన అమరజీవి విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాపరెడ్డి పేరా మార్చాలని మంత్రివర్గ తీర్మానం చేయడం తగదని ఆర్యవైశ్యులు ఆరోపించారు పేరు మార్పు పట్ల పునరాలోచించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ



సందర్భంగా కోరారు తెలంగాణ ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీయ రాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని వినతించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు మహాజన్ జితేందర్ అక్షింతల ప్రభాకర్ తగలపల్లి ఆనంద్ పడగెల శ్రీధర్ గంప హరీష్ చిటికెసి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# కొండ లక్ష్మణ్ బాపూజీ నీ ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఘనంగా జయంతి వేడుకలు

సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం ఉ ద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని అన్నారు. ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప



విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా,

ఉద్యమకారుడిగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీపీఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహారెడ్డి, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జేపీ నగర్ కాలనీలో నిర్మిస్తున్న సి,సి రోడ్డు పనులను అధికారులు, స్థానికలతో కలిసిపరిశీలించిన..కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ జేపీ నగర్ లో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పనులను పరిశించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. జేపీ నగర్ కాలనీ అవృదికి కృషి చేస్తామని, కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల



వారిగా అందు బాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ,ఈ పవన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, స్థానిక నాయకులు మహేశ్వర్ రెడ్డి, జితేందర్, కాలనీ వాసులు రామాంజ నేయరెడ్డి, రాఘవరావు, అశోక్ సంపత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వేంకటేశ్వర శర్మ, బస్వేశ్వ రావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీనగర్ కాలనీలో ఘనంగా వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## ఘన నివాళులర్పించిన. .బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ పరిదిలో గల నేతాజీనగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26,1895, సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని అన్నారు. తొలి భూపోరాటాని కి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామా నికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశా లి అని అన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడుతూ..దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైట్కర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది అని అన్నారు. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర



భూమిని కూడా ప్రజలకు పంచారు. ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు అని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హరికృష్ణ చారి, గోపి నగర్, బేరి చంద్రశేఖర్ యాదవ్, సత్యమ్మ, నీలమ్మ, కుమ్మరి కుంట్ల సౌజన్య, కంపాటి మల్లమ్మ, కుమ్మరి కుంట్ల కోటమ్మ, సాకలి నాగరాజు, రజక రసాల బాలు, ఏం మహేందర్, శ్రీనాథ్, సతీష్, శేఖర్, కృష్ణ, అశోక్, రాజేష్, గురుమూర్తి సాగర్ మేస్త్రి, బీసీ నాయకులు, బీసీ మహిళా సంఘాల నాయకురాలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన.. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపనపల్లిలో 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం డిఈ విశాలాక్షి కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ..గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. నాణ్యతా విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి వాసులతో మాట్లాడి వారి



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి, మురుగ, పల్లపు చంద్రమౌళి, నరసింహ, చిన్న, విక్రమ్ స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారత ఉప రాష్ట్రపతి జగదీప్ దన్ కాడ్ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేఖవత్ లచే అవార్డులు

## ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్,సోమశిలలు ఎంపిక

నిర్మల్ సెప్టెంబర్ 27(తరణం బ్యూరో ) ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ పర్యాటక గ్రామం "క్రాఫ్ట్" కేటగిరీలో నిర్మల్ జిల్లాలోని నిర్మల్, "స్పిరిచ్యువల్ – వెల్నెస్ " కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామాలు ఎంపికైనట్లు కేంద్ర సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో "భారత ఉపరాష్ట్రపతి "జగ్దీప్ ధన్కడ్" ముఖ్య అతిథిగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవంజరిగింది అవార్డులు అందుకున్న నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,నిర్మల్ టాయ్స్,ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.పెంటయ్య.సోమశిల జిల్లా పర్యాటక శాఖ అధికారి




టి.నర్సింహాలు ఉన్నారు నిర్మల్ జిల్లా ఎంపిక కావడం పట్ల

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క నిర్మల్ బి జె పి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముధోల్ ఎమ్మెల్యే పటేల్ లు అధికార పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలలు సంతోషం హర్షం వ్యక్తం చేశారు

# మహిళ,శిశు సంక్షేమశాఖ ఖానాపూర్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ మాస కార్యక్రమం

ఖానాపూర్ సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )ఖానాపూర్ మండల సత్తనపల్లి గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో నిర్మల్ జిల్లాఖానాపూర్ మహిళ అభివృద్ధి సమగ్ర శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు లెవెల్ ఖానాపూర్, పెంబి, దస్తూరాబాద్ కడెం మండలాలకు సంబంధించిన అంగన్వాడి కేంద్రాల పరిధిలో శు క్రవారం పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమం జరిగింది జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంమాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహార విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులు కూడా పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఇంటి భోజనం కంటే అంగన్వాడి కేంద్రాలలో పెట్టే భోజనం పిల్లలు ఆరోగ్యంగా బలంగా అవుతారనిఅన్నారు అంగన్వాడి కేంద్రాలలో పెట్టే పౌష్టికాహార విలువలు ఎక్కువగా ఉంటాయని అంగన్వాడి సిబ్బంది అందిస్తున్నటువంటి సేవలు ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సిడిపిఓ సరిత అన్నారు అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, ప్రతిజ్ఞ కార్యక్రమంఅంగన్వాడీల



ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతకార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో సీడీపీఓ కౌన్సిలర్ నాయకులు జన్నారపు శంకర్ నాయిని సంతోష్.అమానుల్లా ఖాన్ షబ్బీర్ పాషా ఖానాపూర్ ఎంపీడీవో సునీత పెంబీ ఎంపీడీవో రామకాంత్ అధికారులు ఐదు మండలాలకు చెందిన సూపర్వైజర్లుఅంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారుబి

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

## పాల్గొన్న..సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 27 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు సెప్టెంబర్ 27, 2024న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఇతర పోలీసు అధికారులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జెటి. సీపీ (ట్రాఫిక్) డి.జోయెల్ డేవిస్, డీసీపీ ఈఓడబ్ల్యూ కె.ప్రసాద్, ఏడీసీపీ (అడ్మిన్) రవిచందన్ రెడ్డి, ఏడీసీపీ సీఏఆర్ హెచ్‌సీవో షమీర్, సీఏవో వెంకట్ రెడ్డి, సీఏవో అడ్మిన్ గీత, ఏవో రషీదా బేగం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపాలిటీలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీవేడుకలు



ఖానాపూర్ సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి మున్సిపల్ చైర్మన్ రాజర సత్యం సందర్భంగా మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకులు నాయిని సంతోష్ జన్నారపు శంకర్ పరిమి సురేష్ నాయకులు తోట సత్యం మున్సిపల్ మేనేజర్ సురేందర్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కొండ లక్ష్మణ్ బాపూజీచేసిన సేవల్ని పలువురు కొనియాడారు

# ఎస్పీని కలిసిన భైంసా ఇన్స్పెక్టర్ గోపినాథ్



నిర్మల్ సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా భైంసా పోలీస్ స్టేషన్ ఎస్.ఎచ్.ఓ గా నూతనంగా నియమితులైన గోపినాథ్ ఇన్స్పెక్టర్ శుక్రవారం జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఎస్పీ డా.జి. జానకి షర్మిలను కలిశారు ఈ సందర్భంగా భైంసా సమస్యలపై చర్చించటం జరిగింది. గతంలో హైదరాబాద్ లోని కూకట్ పల్లి (కేపీహెచ్ బి ), శంకర్ పల్లి సైబరాబాద్ టాస్క్ ఫోర్స్ లో పని చేసిన అనుభవం గోపినాథ్కు ఉన్నదని అక్కడ ప్రజల మనోభావాలకు అనుగుణంగా భైంసా లొ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ జానకి షర్మిల అన్నారు

# కొట్టుకు పోయిన లోలేవెల్ వంతెన



కమలాపురం, సెప్టెంబర్ 27(తరణం విలేఖరి)మండల పరిధిలోని గంగవరం గ్రామం సమీపంలోని పెన్నా నదిలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన లో లెవెల్ వంతెన కొట్టుకపోయింది గంగవరం నుంచి ఎదురూరు, రాజుపాలెం గ్రామాల మీదుగా ప్రొద్దుటూరు వెళ్లే ఏకైక మార్గం ఈ దారి పెన్నా నది ప్రవాహానికి గంగవరం వద్ద ఉన్న లోలేవల్ వంతెన దాదాపు అంతా పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ బ్రిడ్జి గతంలో ఎన్నిసార్లు కొట్టుకుపోయిన, తాత్కాలిక మరమ్మత్తులు చేసి వదిలి వేయడంతో పూర్తిగా కొట్టుకుపోయింది. శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో ఎదురూరు రాజుపాలెం మీదుగా పొద్దుటూరుకు పోయే రాకపోకలు నిలిచిపోయాయి ప్రజలు ఈ గ్రామాలకు వెళ్లాలంటే దాదాపు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి వెళ్ళవలసిన పరిస్థితి ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి ఈ మార్గం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# గీతం యూనివర్సిటీలో విద్యార్థిని సూసైడ్



పఠాన్ చేరు, సెప్టెంబర్ 27 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..ద్వితీయ సంవత్సరం చదువుతున్న వర్ష (19) అనే విద్యార్థిని హాస్టల్ రూమ్ లో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించగా గమనించిన విద్యార్థులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# అమీన్ పూర్ లో ఘనంగా కొండ బాపూజీ జయంతి వేడుకలు

## పాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 27 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ అమీన్ పూర్ లో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, మున్సిపల్ ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల సత్యనారాయణ రెడ్డి, తదితరులు. పాల్గొన్నారు.

# వృద్ధుల పోషణ వారసులదే ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదారావు

## ఆత్మహత్యకు పాల్పడిన వృద్ధురాన్ని రక్షించిన జాలర్లు

ఖానాపూర్ సెప్టెంబర్ 27(తరణం బ్యూరో ) తమను వారసులు కుటుంబ సభ్యులు పోషించడం లేదని ఓ వృద్ధురాలు ఆవేదనతో ఆత్మహత్యకు పాల్పడింది అయితే జాలర్లు కాపాడి ఆమెను పోలీసులకు అప్పజెప్పారు ఈ మేరకు ఖానాపూర్ సిఐ సైదారావు కుటుంబ సభ్యులను వారసులను పిలిపించి వృద్ధులను చూసుకోవాల్సిన బాధ్యత వారసులకే ఉంటుందని మందలించి వాళ్లను క్షేమంగా చూసుకోవాలని అన్నారు వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం శాంతి నగర్ కు చెందిన బోదాసు సాయవ్వ, వయస్సు 70 సంవత్సరాలు అనే వృద్ధురాలు తనకి వృద్ధాప్యం పైన పడటంతో తన కొడుకు కూతురులు కోడళ్ళు ఇతర కుటుంబ సభ్యులే వ్వరు చూడకపోవడంతో చనిపోవాలనుకుని శ్రీరామ్ నగర్ శివారు నగల గోదావరిలో దూకి, నీటిలో కొట్టుకుపోతుంది అక్కడే చేపలు పడుతున్న జాలరులు గమనించి వృద్ధురాలిని రక్షించి బయటికి తీసి,డయల్ 100 కు ఫోన్ చేయగా బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బంది వెంటనే వెళ్లి ఆమెను సురక్షితంగా పోలీస్ స్టేషన్ కు తరలించారు పోలీస్



స్టేషన్లో విషయం తెలుసుకున్న ఖానాపూర్ సిఐ సైదారావు వృద్ధురాలికి ధైర్యాన్ని కలుగజేసి ఆత్మహత్య చేసుకోవద్దని బోధించారు బంధువులను పిలిచి ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూసుకోవాలని వృద్దురాల్ని అప్పగించారు

# మదనపల్లి లయన్స్ క్లబ్ నందు 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు



మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి లయన్స్ క్లబ్ నందు 22 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు జరిగాయిని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ నివేదిత మరియు జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి లు సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు సూచనలు, మందులు అందించి వారి ఇండ్లుకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ప్రత్యేక కార్యాచరణ లో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈ సేవలు అవసరమైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వందరోజుల పాలన అద్భుతం

## -హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ సయ్యద్ మగ్దూం బుఖారి సాహెబ్.

కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-27-(తరణం విలేఖరి)-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలన అద్భుతంగా కొనసాగిందని హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ అల్ హాజ్ సయ్యద్ షా మగ్దూం బుఖారి సాహెబ్ ఒక తెలిపారు. కడప నగరంలోని ట్రంక్ రోడ్ లో ఉన్న తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి గురించి ఆలోచించే గొప్ప ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడని, ఆయన అందిస్తున్న సేవలు అభినందించదగ్గవని అన్నారు.ఇమామ్ మౌజన్ లకు వేతనాలు అందించడంలోనేగాక పవిత్రమైన హజ్ కు వెళ్లే హాజీలకు లక్ష రూపాయల సబ్సిడీ ఇవ్వడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. మైనార్టీ లోన్ కోసం 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందజేసేలా కృషిచేస్తున్న ముఖ్యమంత్రి సేవలు ప్రశంసనీయమన్నారు. మన కడప హజ్ హౌస్ ను త్వరలో ప్రారంభించేదిశగా కృషిచేయడం శుభపరిణామన్నారు. ఇవేకాకుండా అన్ని విధాలుగా ఆంధ్రరాష్ట్ర ప్రజలకోసం అండగా నిలుస్తూ అహర్నిశలు వారి అభివృద్ధికోసం పాటుపడుతూ ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు అందిస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి



ఎండి ఫారుక్, జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డిలను ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ సయ్యద్ జహీర్ అహ్మద్ బుఖారి, మత గురువులు మౌలానా హుస్సేన్ హుస్సామీ, మౌలానా నూరుల్లా, మౌలానా అబ్దుల్ అజీజ్, మౌలానా గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల బైలు ప్రాంతం లో 50 లక్షలతో రోడ్లు, కాలువలు

### భూమి పూజ లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి

మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం కోళ్ల బైలు పరిసర ప్రాంతాల్లో సుమారు 50 లక్షలతో రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయడం జరుగు తోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడించారు. శుక్రవారం కోళ్లబైలు పంచాయతీ వెంకటేశ్వర పురం, బాబు కాలనీ రోడ్డు పనులలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల అబిష్టం మేరకు పని చేసే ప్రభుత్వమని ప్రకటించారు. గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి వారి విజ్ఞప్తి మేరకు పెద్ద ఎత్తున రోడ్లు మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ప్రాంతం లో పూర్తి స్థాయి లోమౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనను అటకెక్కించిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజలతో మమేకమై వారి అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలోనే గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించా మన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల ను పరిష్కారం చేసే ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు బొమ్మి శెట్టి పురుషోత్తం,రాటకొండ శ్రీని వాసులు నాయుడు, యర్రబల్లి వెంకట రమణ రెడ్డి, ఎంపిడిఓ భాను ప్రసాద్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మునిసిపల్ మేనేజర్ ని కలిసిన సచివాలయం ఉద్యోగుల సంఘం నాయకులు



మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మునిసిపల్ కార్యాలయం మేనేజర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మనోహర్ ను గ్రామ, వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ ఆధ్వర్యంలో నాయకులు కలసి పుష్ప గుచ్ఛం అందించి శుక్రవారం శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రజలకు పూర్తి సమయం అందుబాటులో ఉంటానని తెలిపారు. సచివాలయం ఉద్యోగులు బాగా కష్టపడి పని చేసి ప్రజలు కు సేవ చేయాలని సూచించారు. సచివాలయం ఉద్యోగులకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధక్షులు సిపి వినోద్ కుమార్, నాయకులు శ్రీనివాసులు, శారద, రవీంద్ర నాయక్,ఉస్మాన్, రెడ్డెప్ప, రమేష్ లు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు బాధిత గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి

### -ఆదివాసి భారత మహాసభ ఆంధ్రప్రదేశ్ కమిటీ

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సెప్టెంబరు 27 (తరణం ప్రతినిధి)పోలవరం ప్రాజెక్టు గుంపునకు గురైన గ్రామాలకు బదులు ఆదివాసీల కొరకు నిర్మించిన పునరావాస గ్రామాల కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని అక్టోబర్ 23వ తేదీన జరుప తలపెట్టిన "ధర్నా" ను జయప్రదం చేయాలని ఆదివాసి భారత్ మహాసభ (ఏబీఎం) రాష్ట్ర కార్యదర్శి మడకం రామన్న అధ్యక్షులు, మంద్ర రామిరెడ్డి తదితరులు కొయ్యలగూడెం ధర్నాకు సంబంధించిన కరపత్రాలు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) రెస్టార్ ఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. నిర్వాసిత ఆదివాసీల మౌలిక సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ,ఆదివాసీలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్ )రెడ్ స్టార్ రాష్ట్ర నాయకులు మేడేపల్లి వెంకటరత్నం గారు, ఎం శ్రీనివాస్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి పోటీలకు ఊటుకూరు విద్యార్థులు



రాజంపేట. సెప్టెంబర్.27 (తరణం ప్రతినిధి)ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ పోటీలలో వివిధ క్రీడలలో పాల్గొన్న ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభాషిని తెలిపారు. అండర్-17 విభాగంలో కబడ్డీ పోటీలలో ఉద్దండకపు హారిక ప్రథమ స్థానం మరియు లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానంలో ఎంపికైనట్లు, అలాగే మలిశెట్టి ధరణి కబడ్డీలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. 100, 200, 400 మీటర్ల పరుగు పందెంలో బొక్కు రోషిణి, బాలుర లాంగ్ జంప్ లో సి.మోక్షజ్ఞ ద్వితీయ స్థానంలోనూ, అండర్-17 వాలీబాల్ లో శివ కేశవ, అండర్ -14 లో ధీరజ్ లు రాణించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల కరపత్రా లు విడుదల



రాజంపేట సెప్టెంబర్.27 (తరణం ప్రతినిధి) విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు ) 50 వసంతాల కరపత్రాలను శుక్రవారం రాజంపేటలోని బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు పృథ్వి, సాదిక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియాలో పురుడు పోసుకున్న పిడిఎస్ యు (1974 అక్టోబర్ 12 నాటికి) 50 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారన్నారు .60 దశకంలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు, శ్రీకాకుళ, నక్సల్ బరి పోరాటాల ప్రేరణతో ప్రగతిశీల విద్యార్థులు నూతన సమాజ స్థాపన కోసం విద్యార్థులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారానరన్నారు. ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తోపాటు అనేకమంది విద్యార్థి రత్నాలు తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం అర్పించారని తెలిపారువారు అందించిన ఉద్యమాల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థులు సమాసమాజ స్థాపన కోసం కృషి సాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యునాయకులు సోమశేఖర్ రాజు, వెంకట వర్ధన్ రెడ్డి, లోకేశ్వర్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# డిక్లరేషన్ ఆడిగి నందుకు తిరుమల పర్యటన రద్దా

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట. సెప్టెంబర్.27(తరణం ప్రతినిధి)డిక్లరేషన్ ఫామ్ అడిగినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల పర్యటనను రద్దు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిక్లరేషన్ అడిగినందుకు మీ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారా జగన్ అని ప్రశ్నించారు .5 ఏళ్ల మీ మీ వైకాపా ప్రభుత్వ పాలనలో రథ దహనాలు, విగ్రహాల విధ్వంసం, దేవుని మాన్యాల ఆక్రమణ, దేవాలయాల ఆస్తుల దోపిడీ, దేవాలయాల్లో అన్యమతస్తుల నియామకం, అన్యమత ప్రచారం, దేవాలయ దర్శనాలు, సేవల టిక్కెట్ల అమ్మకం, టీటీడీ పవిత్రతకు భంగం వంటి సనాతన ధర్మ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి, 151 స్థానాలు కాను కాస్తా 11 అయ్యాక కొత్తగా దేవాలయాల దర్శన నాటకం మొదలుపెట్టిన మాజీ సీఎం జగన్ అండ్ కో ముందుగా హిందువులందరికీ బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. చేసిన తప్పులకు లెంపలు వేసుకోవాలని, అన్యమతస్తులు ఎప్పుడు తిరుమలకు వచ్చిన వారు కచ్చితంగా జీవో ఎంఎస్ నెంబర్ 311, రెవెన్యూ ఎండోమెంట్స్ రూల్ నెంబర్ 16 ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలని ఇది బ్రిటిష్ కాలం నుండి అక్కడ కొనసాగుతుందని అది మీకు తెలిసి కూడా గతంలో మీరు వీటి అన్నిటిని తుంగలో తొక్కి స్వామి వారి దర్శనానికి మీరు వెళ్లారని, అలాగే ఏనాడు కూడా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో కుటుంబ సమేతంగా వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించని మీరు సనాతన ధర్మం గురించి మాట్లాడటం చాలా సిగ్గుచేటన్నారు. మీరు ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పి లెంపలేసుకుని తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చి స్వామివారి దర్శనానికి ఎప్పుడైనా మీరు రావచ్చు అలా చేయకపోతే మీరు రావడానికి అనర్హులుఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగు ల ఆదినారాయణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, పార్లమెంటు నాయకులు తోట నగేష్, మహిళా నాయకురాలు ప్రభావతి త[illegible]రులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శి భగత్ సింగ్

### ప్రిన్సిపల్ గోపతి బాల కృష్ణమూర్తి

మదనపల్లి సెప్టెంబర్ 27, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గోపతి బాల కృష్ణమూర్తి అధ్యక్షతన భగత్ సింగ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ అనాడు యువతకు మార్గదర్శకు దయ్యారని కొనియాడారు. పంజాబ్ రాష్ట్రంలో జన్మించిన ఈయన లాహోర్లో విద్యాభ్యాసం చేశాడని గుర్తు చేసారు. భగత్ సింగ్ బ్రిటిష్ పాలన వ్యతిరేకని, జలియన్ వాలాబాగ్ బ్రిటిష్ అనచి వేత విధానాల కు దీటుగా విప్లవ సిద్ధాంతాలతో స్వాతంత్రం పొందాలని భావించాడు. ఢిల్లీ సెంట్రల్ అసెంబ్లీలో బాంబు విసిరి పట్టుపడి ఉరిశిక్షకు లోనయ్యాడన్నారు. ఆ నాటి నుండి ఈనాటి వరకు యువతకు భగత్ సింగ్ స్ఫూర్తి అయ్యాడని, నేటి యువత కూడా దేశ రక్షణకు, అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ నేటి యువత ప్రతిరోజు నాయకుల ను గురుంచి ఒక్కొక్కరిగా తెలుసు కోవాలని, వారి స్ఫూర్తి తో ముందుకు నడిచి స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. న్యాయవాది సోమశేఖర్ మాట్లాడుతూ యువత దేశ భవితకు ఔన్నత్యానికి కృషి చేయాలని కోరారు. బీసీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ దేశం పట్ల ప్రేమ గౌరవం పెంపొందించుకోవాలని కోరారు. విద్యాసంస్థల అధ్యక్షుడు కేశవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భగత్ సింగ్ భావాలు దేశ నాయకుల ఆలోచనలను ఆకలింపు చేసుకుని భవితకు కృషి చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ అధికారి సేగురెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ యువత దేశ సేవకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకురాలు శివ పార్వతి దేవి, తాళంబేడు సాయి శంకర్ రెడ్డి, గంగరాజు జే ఏ సి నాయకులు ఉత్తన్న, విద్యార్థులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు




# నూతన కమిషనర్ గా జగన్నాథం బాధ్యతల స్వీకారం

కమలాపురం, సెప్టెంబర్ 27(తరణం విలేఖరి) కమలాపురం నగర పంచాయతీ నూతన కమిషనర్ గా జగన్నాథం బాధ్యత స్వీకరించారు ఈయన గతంలో ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమిషనర్ గాను పనిచేశారు చిత్తూరు మున్సిపాలిటీలో పనిచేస్తూ అక్కడి నుంచి ఇప్పుడు సాధారణ బదిలీలో భాగంగా కమలాపురం నగర పంచాయతీ కమిషనర్ గా బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేసిన కమిషనర్ రాముడు పులివెందులకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు ప్రజలు కూడా ఏ సమస్య ఉన్న తమ వద్దకు వచ్చి చెప్పుకుంటే పరిష్కారం మార్గం చూపుతానన్నారు నగర పంచాయతీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన కోరుకునే విధంగా కమలాపూర నగర పంచాయతీ అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు



28.09_Thur-Tharanam 1-8.qxd 9/27/2024 7:30 PM Page 8



# కొప్పర్తి ఎం ఎస్ ఎం ఈ తొలగించవద్దు

## ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పార్లమెంటు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



కడప సెప్టెంబర్ 27( తరణం క్రైమ్ రిపోర్టర్), గురువారం రోజు అమరావతి లోని సీఎం చంద్రబాబు నాయుడు కలిసి ఎం ఎస్ ఎం ఈ సెంటరును కప్పర్తిలోనే ఉంచాలని అలాగే అనేక పరిశ్రమలను కడపకు తేవాలని వారు సీఎం చంద్రబాబు నాయుడుకి విన్నవించారు. అలా చేయడం వలన కడప జిల్లాలోని యువతీ యువకులకు పెద్ద ఎత్తున ఉ ద్యోగ అవకాశాలు కలిసి వస్తాయని కాబట్టి ఇంకా కొత్త కొత్త పరిశ్రమలు కడపలో ఏర్పాటు చేయాలని వారు సీఎం చంద్రబాబు నాయుడుని కలిసి విన్నవించారు. కావున కడప యువతీ యువకులు ఆర్థికంగా అభివృద్ధి చెందా లంటే అనేక పరిశ్రమలను కొప్పర్తి పరిశ్రమ వాడికి తీసుకురావాలని వారు తెలిపారు.

# ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు వర్షాలు



(విశాఖపట్నం.సెప్టెంబర్27,తరణం ప్రతినిధి)ఉత్తరాంధ్రలో రాగల 24 గంటల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారి కెవిఎస్.శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్రంపై రుతుపవనాల ప్రభావం సాధారణంగా ఉ ందన్నారు. గడిచిన 24 గంటల్లో శ్రీకాకుళం జిల్లా కళింగపట్నంలో 10 సె.మీ.,విశాఖలో 9 సె.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.దక్షిణకొస్తాలో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# పెట్రోలియం , సహజ వాయువు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా పుట్టా మహేష్ కుమార్



ఏలూరు సెప్టెంబర్ 27( తరణం ప్రతినిధి)పెట్రోలియం మరియు సహజ వాయువు పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఏలూరుకు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ నియమితులయ్యారు. యువ డైనమిక్ నాయకుడి ఎంపికపై ప్రజలు జిల్లా అంతటా సంబరాలు చేసుకున్నారు.పార్లమెంటు సభ్యునిగా, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కమిటీకి విలువైన అనుభవాన్ని . నైపుణ్యాన్ని తెస్తున్నారు. రాజకీయ నాయకుడిగా అతని అనుభవం నిస్సందేహంగా పెట్రోలియం , సహజ వాయువుకు సంబంధించిన విషయాలపై సమాచారంతో మంచి నిర్ణయాలు తీసుకోవడానికి దోహదం చేస్తాయి.పెట్రోలియం , సహజ వాయువు స్టాండింగ్ కమిటీ దేశం యొక్క ఇంధన రంగాన్ని పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, అభివృద్ధి , జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. యువ నాయకులకు సాధికారత కల్పించడంలో ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియామకం ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణించబడుతుంది. ఈ నియామకం పెట్రోలియం , సహజవాయువు రంగంలో పురోగతిని పెంచుతూ కమిటీకి తాజా దృక్కోణాలు మరియు వినూత్న ఆలోచనలను తీసుకువస్తుందని ప్రజలు భావిస్తున్నారు.పెట్రోలియం , సహజవాయువు పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి, పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యాటక రంగం ప్రధానమైన రంగం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి.



కమలాపురం, వేంపల్లి సెప్టెంబర్ 27 (తరణం విలేకరి)పర్యాటక రంగం ప్రధానమైన రంగం అని ,ఈ రంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింతప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూప్రపంచ పర్యాటక దినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం,పర్యాటక కేంద్రం అయిన కడప జిల్లాలోని గండి క్షేత్రాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పర్యాటకం పై అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్య సమితి ప్రతియేటా సెప్టెంబర్ 27ను ప్రపంచ పర్యాటక దినంగా 1980 లో ప్రకటించిందన్నారు. సామాజిక,రాజకీయ,సాంస్కృతిక రంగాలమీద పర్యాటక రంగం ఎక్కువ ప్రభావంచూపుతుందన్నారు.వివిధదేశాలు,రాష్ట్రాలు,ప్రాంతాల మధ్య అనుబంధాలు పెంచడం లో పర్యాటకం పాత్ర గణనీయంగా వుంటుందన్నారు.ప్రతి సంవత్సరం ఒక్కొక్క థీమ్ తో కార్యక్రమాలు వుంటాయని ,ఈ సంవత్సరం శాంతి ప్రధాన థీమ్ అన్నారు.కడప జిల్లాలో గండికోట,సిద్ధవటం కోట,గండి,ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవాలయం,అమీన్ పీర్ దర్గా,దేవుని కడప దేవాలయం,బ్రహ్మం గారి మటం,సంగమేశ్వర దేవస్థానం,లంకమల్ల అభయారణ్యం ఇలా ఎన్నో పర్యాటక కేంద్రాలున్నాయన్నారు.వీటికి తగిన ప్రచారం,వసతులు ప్రభుత్వాలు కల్పించాలి అన్నారు.పులివెందుల నియోజకవర్గం లో వున్న గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అతి పురాతన ఆలయం అని ,పవిత్ర పాపాఘ్ని నదీ తీరాన ప్రకృతి అందచందాలతో వుంటుందన్నారు.ప్రతి పర్యాటక ప్రేమికుడు సంధర్శించాల్సిన ప్రదేశం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్ నాథరెడ్డి,,ఉత్తన్నా,నాగరాజు,సుబ్బరాయుడు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో మంత్రి కుమారుని ఘనంగా పుట్టినరోజు వేడుకలు




లక్కిరెడ్డిపల్లి , సెప్టెంబర్ 27 తరణం మండలంలోని టిడిపి కార్యాలయంలో రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు 17 సంవత్సరం మండిపల్లి నిశ్చల నాగిరెడ్డి జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమక్షంలో యనమల మదన్ మోహన్ కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు నాన్న లాగానే చదువులోను, వ్యక్తిత్వంలోనూ చాలా ఉన్నతమైన భావాలను, సహాయం చేసే గుణం, చిన్నప్పటి నుంచి కలిగి ఉండడం, మండిపల్లి వారి రక్తంలోనే ఉంది అని కొనియాడారు ఈ కార్యక్రమంల్లో యనమల మదన్ మోహన్, వెంకటేశ్వర్లు గురుస్వామి,షఫీ నాయుక్ , రౌతు శంకర్, మూగి సుబ్బరాయుడు, అంగడి రమణ,మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ చిట్లూరు చలపతి, అదిమూలం రెడ్డిశేఖర్, తుమల హరి,రాజా, లోకేష్, గంగాధర్, యుగేంద్ర, రచరాయుడు, కొలిమి రవిశంకర్,కొంచెపు హేమంత్,వీరాంజనేయులు,రమణ, యోగంజి, రమణ, నాగరాజు, సిద్ధప్ప నాయుడు, నాని, రమణ మొదలైన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# జ్యోతి బా ఫూలే స్థాపించిన సత్య శోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినం సందర్భంగా

# బ్రాహ్మణీయ హిందూత్వ ఫా సిస్టువిధానాలకు వ్యతిరేకంగా పోరాడండి

## సిపి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యదర్శి డి పి పోలయ్య




నెల్లూరు సెప్టెంబర్ 27(తరణం బ్యూరో )బ్రాహ్మణీయ హిందూత్వ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా సి పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నెల్లూరు జిల్లా సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నెల్లూరు జిల్లా కార్యాలయం సైదాపురం లో కుల నిర్మూలన పైసిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఉ మ్మడి నెల్లూరు జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య ఆద్వర్యంలో కుల నిర్మూలన పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సు లో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచం లో ఏ దేశం లోలేని విధంగా ఈ దేశం లో అవమానీయ దుర్మార్గ కుల వ్యవస్థ ఏర్పడి మూడు వేల సంవత్సరాలు గా కొనసాగుతోందన్నారు.ప్రజలు వర్గం జాతి మతం తో పాటు సాంఘిక కులాలు ప్రాతి పదిక పై విభజించ బడి ఉ న్నారన్నారు.హిందూ మతం కుల వ్యవస్థకు ప్రాతి పాదిక అయితే తరువాత క్రమం లో క్రైస్తవ మహమ్మదీయ సిక్కు మతాల లో కులాలు ఏర్పడ్డాయన్నారు.పుట్టిన బిడ్డ దగ్గర నుండి చనిపోయే వరకు కులం మతం ప్రసక్తి సమాజం లో సాగుతోందన్నారు.నేడు మూడు వేల కులాలు లక్షకు పైగా విభజించ బడి ఉన్నాయన్నారు.కుల వ్యవస్థ ప్రజా స్వామ్యానికి లౌకిక వాదానికి తీవ్ర వ్యతిరేక మైందని ఎద్దేవా చేశారు. ఈ వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఎందరో మహనీయులు కృషి చేశారన్నారు.మధ్య యుగాల కాలం లోకుల వ్యతిరేక ఉద్యమం భక్తి ఉద్యమం పేరు తో కొనసాగిందన్నారు.రామానుజుడు,రామ నందుడు, తుకారం బసవేశ్వరుడు,కబీర్,జ్ఞానేశ్వర్ ఆంధ్రప్రదేశ్ లో బ్రహ్మ నాయుడు,వేమన పోతులూరి వీర బ్రహ్మం వంటి వారు కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రచారం చేసిన వారేనన్నారు.కుల నిర్మూలన కోసం జ్యోతి బాబా పూలే సత్య శోధక్ సమాజ్ ను స్థాపించి నిర్విరామంగా కృషి చేశారన్నారు.సత్య శోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని బ్రాహ్మణీయ హిందూత్వ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 24 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా కుల నిర్మూలన అవగాహన సదస్సులు సభలు ప్రదర్శనలు సహపంక్తి భోజనాలు నిర్వహించాలని సిపి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు నిచ్చిందన్నారు.వెనుక బడిన మాలి కుటుంబం లో జన్మించిన జ్యోతి బా పూలే వర్ణ వ్యవస్థను అవమానాలకు వివక్షతకు స్వయంగా గురై బాద పడి ఈ విధంగా తక్కువ కులాల వారు మానసికంగా బానిసత్వన్ని అలవర్చుకునేలా లోంగి పోవడానికి కారణం పవిత్ర గ్రంధాలు గా పరిగణించ బడే మత గ్రంధాలు వేదాలు ఇతి హసాలు పురణా లేనని బావించారన్నారు.అంటరాని యువతి యువకుల కోసం పాఠశాలలను నెలకొల్పా రన్నారు.ఆడబిడ్డలకు ప్రత్యేక పాఠశాల నెల కొల్పి వారికి విద్యను అందించడం కోసంతన బార్య సావిత్రి బాయి పూలే కి చదువు నేర్పి శిక్షణ యి చ్చా రన్నారు.తొలి మహిళా ఉపాధ్యాయు రాలుగా సావిత్రి బాయి పూలే అగ్ర కుల చీ దరింపులకు,బెదిరింపులకు,దా డు లను లెక్క చేయ కుండా జ్యోతి బాపులే బాటలో పయనిం చిందన్నారు.1873 లో సెప్టెంబర్ 24న సత్య శోధ క్ సమాజాన్ని స్థాపించి అవమానీయ కుల నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారన్నారు.నేడు ప్రభుత్వాలు దళితులకు అది వాసీలకు పీడిత ప్రజానీ కానికి యిచ్చే సంక్షేమ పథకాలు తీసుకొచ్చే సంస్కరణలు కేవలం వారిని నిత్యం ప్రభుత్వాల పై ఆధార పడే వాళ్ళు గా తయారు చేయడం తప్ప మరొకటి కాదన్నారు.ఆయా వర్గాల విముక్తి మాత్రం భూమి సమస్య తోనే ముడి పడి ఉందన్నారు.గతం లో ప్రభుత్వం వేసిన కోనేరు రంగారావుకమిషన్ ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.కానీ భూ పంపిణీ జరగ లేదన్నారు.భూ పోరాటాలకు దళిత ఆది వాసి పీడిత ప్రజానీకం సమాయత్తం కావాలన్నారు.ఆ బాటలో దళితులు ఆది వాసి లు పీడిత ప్రజలు పయనించాలని కోరారు.కుల వ్యవస్థకు మూలమైన అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థ నూతన ప్రజా స్వామిక విప్లవం ద్వారా కూల్చి వేయాల న్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యదర్శి కె రమేష్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ఎం అంకయ్య,జిల్లా నాయకులు ఎం వెంకటయ్య, ఐ ఎఫ్ టి యు ఉమ్మడి గూడూరు డివిజన్ కార్యదర్శి కె చంగల్ రావు ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు వై సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమలోనే ఎం ఎస్ ఎం ఇ, న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

## -ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి.

కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-27-(తరణం విలేఖరి)-శ్రీ బాగ్ ఒప్పంద ప్రకారం తెలుగు రాష్ట్ర మొదటి రాజధాని రాయలసీమలోనే ఉండేదని, సీమ నాయకుల అధికార దాహానికి రాజధానిని ఇతర ప్రాంతాలకు తరలించుక పోతావున్నప్పటికి జీవత్సవాలలాగా చూస్తూ ఉండిపోయారని, వారు కూర్చున్న కొమ్మనే నరుక్కునే స్థాయికి దిగజారి పోయారని, రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.27వ తేది శుక్రవారం రాష్ట్ర కార్యాలయం నందు సూరినేని సిద్ధిరామయ్య అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ కరవుఎడారిలో అక్కడక్కడ మొలకలు చిగురించినట్లు, కేంద్ర నిధులతో కడపలో ఎం ఎస్ ఎం ఇని ఏర్పాటుచేస్తే! దానిని రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి తరలించకపోవడాన్ని ఆయన వ్యతిరేకించారు, కూటమి ప్రభుత్వం వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని, ఉక్కు పరిశ్రమ పనులను యుద్ధ ప్రతిపాదికన ప్రారంభించాలని, శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేయాలని, అమరావతిలో ఏర్పాటు చేయనున్న అనేక పరిశ్రమలలో సగభాగం రాయలసీమలో ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా కడప జిల్లాకు ఏమి చేయకపోగా ఉన్నవాటిని తరలించుకపోతే రాయలసీమ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు సీమలో పురుడుపోసుకుంటాయని,విద్య, వైద్యం ఉపాధి మొదలైన రంగాలను రాయలసీమలో అధికంగా ఏర్పాటు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు.ఆర్ సి పి పుట్టపర్తి జిల్లా కమిటీరద్దుకమ్యూనిస్టు ప్రమాణాలకు అనుకూలంగా లేని పుట్టపర్తి జిల్లా కమిటీని రద్దు చేయాలని, పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అదేవిధంగా కొత్త జిల్లా కమిటీని ఎన్నుకునేంతవరకు ఒక తాత్కాలిక కమిటీని నియమించే అధికారం రాష్ట్ర కేంద్రంలో ఉన్న రాష్ట్ర కమిటీకి ఇస్తూ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఈ విషయాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు, అధికారులు గమనించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ తెలియజేసింది.కార్యక్రమంలో మక్బుల్ బాష, నాగన్న, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.